# కొండగల్‌కు మహర్దశ

## గురుకులాలకు రూ.73.45 కోట్లు మంజూరు



హైదరాబాద్,జూన్13: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో బీసీ గురుకుల విద్యా సంస్థల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.73.45 కోట్లు మంజూరు చేసింది. కొడంగల్ ప్రాంత అభివృద్ధి సంస్థ పరిధిలో బీసీ గురుకుల జూనియర్ కాలేజీ నిర్మాణానికి రూ.25 కోట్లు, బీసీ గురుకుల పాఠశాల కోసం రూ.23.45 కోట్లు, బొమ్మరసిపేట మండలం బురాన్‌పేటలో బీసీ బాలికల గురుకుల పాఠశాల, కాలేజీ నిర్మాణానికి మరో రూ.25 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.




తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్
STATE ROUNDUP

ప్రజాజ్యోతి తెలంగాణ శుక్రవారం, 14 జూన్ 2024 పేజీల్-12


# నామినేటెడ్ పదవులపై నేతల ఆరా!

## వ్యవసాయ మార్కెట్ కమిటీల కోసం నేతల దృష్టి



మహబూబ్‌నగర్,జూన్ 13: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నామినేటెడ్ పదవులపై కాంగ్రెస్ నేతలు దృష్టి పెట్టారు. తమకు పదవు కోసం అందుబాటులో ఉన్న నేతలతో చర్చిస్తున్నట్లు సమాచారం. జిల్లాలో 19వ్యవసాయ మార్కెట్‌లు ఉండగా షాద్ నగర్, ఆమనగల్లు, కొడంగల్ పట్టణాలు రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలోకి వెళ్లాయి. ప్రస్తుతం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 16మార్కెట్‌లు పనిచేస్తున్నాయి. మహబూబ్ నగర్, బాదేపల్లి, నాగర్ కర్నూల్, గద్వాల, మధనాపురం, మక్తల్, అలంపూర్, మిగతా 2లో..

## ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమం

# ప్రోత్సహిస్తాం

## ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



ఖమ్మం,జూన్13: ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యాహక్కు చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఏపీలో విలీనమైన ఐదు టీఎస్ గ్రామాల భవితవ్యంపై వైఖరి చెప్పాలని రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ కోరింది. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సాంకేతికతను అందిపుచ్చుకుని నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఎన్ఎస్ కెనాల్ కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల మిగతా 2లో..

### కారు అద్దాలు పగులకొట్టి 3లక్షలు చోరీ

నారాయణపేట,జూన్13: పార్క్ చేసిన కారు అద్దాలు పగులగొట్టి రూ.3లక్షలు గుర్తు తెలియని దుండగులు దోచుకెళ్లిన సంఘటన నారాయణపేట జిల్లా కేంద్రంలోని చౌక్ బజార్‌లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. కోస్గికి చెందిన వెంకటేష్ అనే వ్యక్తి ఇంటి లోన్ కోసం తీసుకొచ్చిన డబ్బులను కారులో పెట్టి డీడీ తీసుకునేందుకు బ్యాంక్ వెళ్లాడు. ఇదే అదనుగా భావించిన దొంగలు కార్ డ్రైవింగ్ సీట్ అద్దాలు పగులగొట్టి అందులో రూ.3 లక్షల ఎత్తుకెళ్లారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### ప్రహరీగోడ కూలి ముగ్గురు కూలీల దుర్మరణం

మంచిర్యాల,జూన్ 13: మంచిర్యాల జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. ప్రహరీ గోడ కూలీ ముగ్గురు కూలీలు మృతి చెందారు. ఈ విషాదకర సంఘటన జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తా వద్ద గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఓ ఇంటి నిర్మాణం కోసం పునాది తవ్వుతుండగా ఒక్కసారిగా కంపౌండ్ వాల్ కూలీపై పడటంతో అక్కడికక్కడే మృతి చెందారు. రెండు మృతదేహాలను వెలికి తీయగా మరో మృతదేహాన్ని వెలికితీసేందుకు ప్రయత్నిస్తున్నారు.

**చిత్రపురి కాలనీ హౌసింగ్ సొసైటీలో మరో స్కాం వెలుగు చూసింది. సొసైటీ భూముల్లో ట్విన్ టవర్స్ నిర్మాణం పేరుతో హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు వల్లభనేని అనిల్‌కుమార్ కోట్లు వసూలు చేశారని బాధితులు పోలీసులను ఆశ్రయించారు. కేటాయింపులో వందల కోట్లకు గోల్‌మాల్ జరిగినట్లు పోలీసు దర్యాప్తులో వెలుగుచూసిన తరుణంలో తాజాగా వసూళ్ల ఆరోపణలు కలకలం రేపుతున్నాయి.**




## చిత్రపురి కాలనీలో

# మరో మోసం

## ట్విన్ టవర్స్ నిర్మాణం పేరుతో కోట్లు వసూలు

## ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు

హైదరాబాద్,జూన్13: హైదరాబాద్ రాయదుర్గం ప్రాంతానికి చెందిన రత్న శ్రీరంగ జాయింట్ వెంచర్స్ భాగస్వామి వైఎల్ అమర్‌నాథ్‌బాబు కొన్నేళ్లుగా నిర్మాణ రంగంలో ఉన్నారు. మణికొండ చిత్రపురికాలనీలో సినీ కార్మికుల కోసం 3.20 ఎకరాల విస్తీర్ణంలో జంట భవనాలు నిర్మాణ కాంట్రాక్టు చేపట్టాలని ఆయనకు ఒ.కళ్యాణ్‌బాబు అనే మధ్యవర్తి ద్వారా సమాచారం అందింది. కళ్యాణ్‌బాబు మాటలు నమ్మిన అమర్‌నాథ్‌బాబు చిత్రపురి కాలనీ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు వల్లభనేని అనిల్‌కుమార్, కార్యదర్శి పిఎస్ఎన్ దొర, కోశాధికారి లలిత ఇతర కమిటీ సభ్యుల్ని కలిశారు. మొత్తం 10 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో టవర్స్ నిర్మాణానికి సంబంధించి టెండరు నమూనాలో కొటేషన్ ఇతర వివరాలు సమర్పించారు.
కొన్ని రోజుల చర్చల తర్వాత రత్న శ్రీ రంగ సంస్థ పేరిట 2023 ఫిబ్రవరిలో భవన నిర్మాణ కాంట్రాక్టు ఒప్పందం కుదుర్చుకున్నారు. గతేడాది మార్చిలో అమర్‌నాథ్‌బాబు తన సంస్థ ఖాతా నుంచి అడ్వాన్సు కింద 3.20 కోట్లు హౌసింగ్ సొసైటీ ఖాతాకు బదిలీ చేశారు. ఆ తర్వాత అధ్యక్షుడు వల్లభనేని అనిల్‌కుమార్ హెచ్ఎండిఎ అనుమతులు మిగతా 2లో..

### కాళేశ్వరం నుంచి కార్ రేసింగ్ వరకు అవినీతి

**అన్నింటా కల్వకుంట్ల కుటుంబం అవినీతి బ్రాండ్**
**టీపీసీసీ అధికార ప్రతినిధి భవానీ రెడ్డి విమర్శలు**

హైదరాబాద్,జూన్13: కాళేశ్వరం నుంచి మొదలు పెడితే కార్ రేసింగ్ వరకు అన్నింటిలో కేసీఆర్ అవినీతి బయట పడ్డదని టీపీసీసీ అధికార ప్రతినిధి భవానీ రెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ తమ ప్రభుత్వ హయాంలో అవినీతే జరగలేదని హరీశ్‌రావు, జగదీశ్ రెడ్డి సుద్దపూసల్లా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ చెప్పితేనే చేశామని స్వయానా అప్పటి అధికారులే విచారణలో చెప్పారన్నారు. ఏ తప్పు చెయ్యనప్పుడు విచారణకు ఎందుకు హాజరు కావడం లేదని, వాయిదాలు ఎందుకు కోరుతున్నారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్‌లో కేటీఆర్, కవిత, కేసీఆర్

మిగతా 2లో..



## మసకబారిన ఇమేజ్ కాపడుకునే యత్నం

### మోడీ జి-7 సదస్సుకు వెళ్లడంపై జైరామ్ విమర్శలు

న్యూఢిల్లీ,జూన్13: మసకబారిన తన అంతర్జాతీయ ఇమేజ్‌ను కాపాడుకునేందుకే ప్రధాని నరేంద్రమోడీ జి7 సదస్సుకు హాజరవుతున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ విమర్శించారు. జి 7 సదస్సుకు గతంలో 2007లో అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ వెళ్లిన విషయాన్ని జైరాం రమేష్ ఈసందర్భంగా ప్రస్తావించారు. అప్పటి మన్మోహన్ సింగ్ సదస్సుకి వెళ్లి కొత్త కొత్త ఫార్ములాలతో చరిత్ర సృష్టిస్తే.. ఇప్పుడు ప్రధాని కేవలం అంతర్జాతీయంగా మసకబారుతున్న తన ఇమేజ్‌ని కాపాడుకోవడానికే నని వెళ్లారని జైరాం రమేష్ అన్నారు. ఈమేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'జి7 సదస్సు 1970ల నుండి జరుగుతోంది. 1997-2014 మధ్య రష్యా కూడా సభ్య దేశంగా ఉంది. 2003 నుండి భారత్, చైనా, బ్రెజిల్, మెక్సికో, దక్షిణాఫ్రికా దేశాలను జి7 సమ్మిట్‌లకు ఆహ్వానిస్తున్నారు. 2007లో జరిగిన జి7 సమ్మిట్‌లో ప్రపంచ వాతావరణ మార్పులపై అప్పటి భారత ప్రధాని మన్మోహన్‌సింగ్, జర్మన్ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్ 'సింగ్- మెర్కెల్ ఫార్ములా'ను సమర్పించారు

. ఈ ఫార్ములాను ప్రవేశపెట్టి వీరిద్దరూ చరిత్ర సృష్టించారు. నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ విషయ పరిజ్ఞానంతో గ్లోబల్ సౌత్ వాణిని వినిపించే నేతగా ఎదిగారు. కానీ మోడీలా సొంత డబ్బా కొట్టుకోవడం ద్వారా కాదని మోడీని ఎద్దేవా చేశారు. కేవలం తన అంతర్జాతీయ ప్రతిష్టను మెరుగుపరుచుకుందుకు జి7 సదస్సుకు వెళుతున్న మోడీ నుంచి ఈ ఘన చరిత్రను ఆయన అంగీకరిస్తాడాని ఆశించలేము.' అని రమేష్ తన పోస్టులో పేర్కొన్నారు. కాగా, ప్రధాని నరేంద్రమోడీ వం-సగా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. తాను ప్రధాని పదవి చేపట్టిన తర్వాత తొలి విదేశీ పర్యటనకు ఇటలీ వెళ్లారు. ఇటలీలో అపూలియాలో జి7 సదస్సు జరగనుంది. ఈ సదస్సులో పాల్గొనేందుకు మోడీ ఇటలీ వెళ్లారు.

## చిత్రపురి కాలనీలో మరో మోసం

మొదటిపేజీ తరువాయి..

పేరిట 1.80 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేయగా ఓ మధ్యవర్తి ఇంట్లో నగదు రూపంలో చెల్లించారు. ఇదిగాక మరో 1.80 కోట్లు కళ్యాణ్ ఆరట్స్ పేరుతో ఉన్న బ్యాంకు ఖాతాకు బదిలీ చేయించుకున్నారు.

ఆ తర్వాత అనిల్‌కుమార్ డిమాండ్ మేరకు మధ్యవర్తిత్వం చేసిన కళ్యాణ్‌కు 20 లక్షలు చెల్లించారు. ప్రాజెక్టు చేపట్టడానికి ముందు అమర్‌నాథ్‌కు 15 లక్షలు ఖర్చయ్యాయి. ఈ ప్రక్రియ కొనసాగుతుండగా అకస్మాత్తుగా సొసైటీ అమర్‌నాథ్‌కు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇతర కాంట్రాక్టర్ల నుంచి అనధికారికంగా బిడ్లు ఆహ్వానించింది. తనను ఉద్దేశపూర్వంగా మోసం చేసిన అనిల్, మధ్యవర్తి కళ్యాణ్‌పై చర్యలు తీసుకోవాలని అమర్‌నాథ్ ఫిర్యాదులో పేర్కొన్నారు. తనకు తెలిసిన సమాచారం ప్రకారం ఓ కాంట్రాక్టరు దగ్గర 15 కోట్లు అడ్వాన్సుగా తీసుకుని అనిల్‌కుమార్ ట్విన్ టవర్ల నిర్మాణానికి కొత్త ఒప్పందం కుదు-ర్చుకున్నారని ఫిర్యాదులో ఆరోపించారు. గతంలో ఇదే చిత్రపురి కాలనీ ఇళ్లు కేటాయింపులో అవకతవకలపై చిత్రపురి కాలని హౌసింగ్ సొసైటీ ప్రెసిడెంట్ వల్లభనేని అనిల్‌ను రాయదుర్గం పోలీసులు కస్టడిలోకి తీసుకున్నారు. ఇళ్లు కేటాయింపులో అనర్హులకు, చిత్ర పరిశ్రమకు సంబంధం లేని వారికి ఇచ్చారని బాధితులు రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు వల్లభనేని అనిల్‌ను అరెస్టు చేశారు.

## కాళేశ్వరం నుంచి కార్ రేసింగ్ వరకు అవినీతి

మొదటిపేజీ తరువాయి..

అందరూ భాగస్వాములేనని అన్నారు. హామీలు అమలు చేయకపోతే కాంగ్రెస్‌ను ప్రజలు నిలదీస్తరని, కానీ కేసీఆర్ చేసిన అవినీతిని వెలికి తీసేవరకు వదిలేది లేదని హెచ్చరించారు. అవినీతికి కేసీఆర్ కుటుంబం బ్రాండ్ అంబాసిడర్లని ఎద్దేవా చేశారు. విద్యుత్ కొనుగోలు లో జస్టిస్ నరసింహా రెడ్డి కమిటీ విచారణకు పిలుస్తే కేసీఆర్ ఎందుకు గడువు అడుగుతున్నారని ప్రశ్నించారు. అవినీతికి కేరాఫ్ కల్వకుంట్ల కుటుంబమని ఆరోపించారు. ఇప్పటికే కవిత లిక్కర్ కుంభకోణంలో జైల్లో ఉన్నారన్నారు. గత ప్రభుత్వంలో 5వేల పాఠశాలను మూయించారన్నారు. కానీ సింగిల్ టీచర్ ఉన్న పాఠశాలలు కూడా నడిపిస్తాం అని సీఎం చెప్పారని తెలిపారు. ఎన్నికల కోడ్ వల్ల కల్వకుంట్ల కుటుంబ అవినీతిపై జరుగుతున్న విచారణ కొంత ఆలస్యమైందన్నారు. చివరకు సంతోష్ రావు కూడా హరిత హారంలో మొక్కల కొనుగోలులో భారీ ఎత్తున అవినీతి చేశాడన్న ÷ర్? అయ్యారు. గొర్రెలు, చేపల పంపిణీ నుంచి మొదలు పెడితే శానిటరీ ప్యాడ్స్ వరకు అన్నింటిలోనూ అవినీతి చేశారని మండిపడ్డారు




## ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమం ప్రోత్సహిస్తాం

మొదటిపేజీ తరువాయి..

పునఃప్రారంభోత్సవ కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఉపముఖ్యమంత్రి పాల్గొని విద్యార్థులకు యూనిఫారాలు పంపిణీ చేశారు. మెగా డీఎస్సీ ద్వారా 10వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నట్లు నాగేశ్వరరావు తెలిపారు. 2000 కోట్లు ఖర్చు చేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ మాట్లాడుతూ పాఠశాలల పునఃప్రారంభం రోజునే పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు అందించడం హర్షించదగ్గ పరిణామమన్నారు. విద్యార్థినుల యూనిఫాంలను మహిళా స్వయం సహాయక సంఘాలు తయారు చేయగా, మహిళలకు కటింగ్, బటన్, బటన్‌హోల్ మిషన్లను ఆపరేట్ చేయడంలో శిక్షణ ఇచ్చారు.



## నాంపల్లి పరిధిలో దారుణ ఘటన

### తాగిన మైకంలో కారుతో ఢీకొని వ్యక్తి హత్య

హైదరాబాద్,జూన్13: నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. నాంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో తాగిన మైకంతో నలుగురు యువకులు మితిమీరిన వేగంతో కారు నడుపుతూ ఒకరి మరణానికి కారణమయ్యారు. ఈ ఘటనలో



మరొకరు ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నారు. నాంపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కూకట్ పల్లిలోని ఒక హాస్టల్ లో నాగర్ కర్నూల్ కు చెందిన నలుగురు బ్యాచిలర్ యువకులు ఉంటున్నారు. వారిలో ఒక యువకుడి పుట్టినరోజు సందర్భంగా ఫుల్ గా మద్యం సేవించి కాల్ సెంటర్ కు చెందిన కారులో చార్మినార్ కు వెళ్లారు. అక్కడే అతడి పుట్టిన రోజు సెలబ్రేషన్స్ నిర్వహించారు. నంతరం మితిమీరిన వేగంతో వాహనం నడిపిస్తూ. ఒక ఆటో ను బలంగా ఢీకొట్టారు. దీంతో ఆటో ఫల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. మద్యం మత్తులో ఉన్న ఆ యువకులు కారును ఆపకుండా వేగంగా పారిపోయేందుకు ప్రయత్నించారు. అదే సమయంలో అటుగా వెళ్తున్న నెరేడ్ మెట్ కు చెందిన అజయ్ అనే యువకుడు ఆ కారును ఆపే ప్రయత్నం చేశాడు. కానీ వారు కారును ఆపకుండా ఆ యువకుడిని ఢీకొట్టి... అతని పై నుండి వాహనాన్ని పోనిచ్చారు. దీంతో కారు కింది పడి అజయ్ తీవ్ర రక్త స్రావంతో నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మద్యం మత్తులో ఒకరి మృతికి ప్రత్యక్షంగా కారణమై, ఆటో డ్రైవర్ ప్రాణాపాయ స్థితికి కారణమైన నలుగురు యువకులపై పోలీసులు కేసు నమోదు చేశారు. వారిలో ఇద్దరిని అరెస్ట్ చేయగా.. మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. ప్రస్తుతం వారికోసం పోలీసులు గాలిస్తున్నారు. ఇటీవల కాలంలో ఈ తరహా దారుణాలు ఎక్కువయ్యాయి. ఫుల్ గా తాగి వాహనాలతో రోడ్ల మీదకు వచ్చి సామాన్యుల ప్రాణాలు తీస్తున్నారు. పుణె పోర్షే కారు కేసు దేశ వ్యాప్తంగా ఎంతటి సంచలనంగా మారిందో తెలిసిందే. ఓ మైనర్ నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల ఇద్దరు ఐటీ ఉద్యోగులు మృతి చెందారు. పూణెళికు చెందిన ఓ రియల్టర్ కుమారుడు పోర్షే టైకాన్ కారును తాగి నడిపి రోడ్డు మీద బైక్ పై వెళ్తున్న ఇద్దరు సాఫ్ట్ వేర్ ఉద్యోగులను ఢీకొట్టారు. కారు నడిపిన వ్యక్తి వయస్సు 17 సంవత్సరాలు. దురదృష్టవశాత్తు ఈ ఘటనలో ఇద్దరూ స్పాట్ లోనే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం జరిగిన 15 గంటల్లోనే అతడికి బెయిల్ మంజూరు అయింది. దీంతో తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి. నిందితుడు మైనర్ కావడం, పెద్ద ఫ్యామిలీకి చెందిన వ్యక్తి కావడంతో అతడిని కాపాడేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఏదీ ఏమైనా తాగి రోడ్ల మీద వాహనాలు నడిపే వారిని, మైనర్లకు వాహనాలను ఇచ్చే వారిని కఠినంగా శిక్షించాలన్న డిమాండ్ పెరుగుతోంది.

## నామినేటెడ్ పదవులపై నేతల ఆరా!

మొదటిపేజీ తరువాయి..

వనపర్తి, కల్వకుర్తి, అచ్చంపేట, నారాయణపేట, దేవరకద్ర, కొల్లాపూర్, కోస్గీ, ఆత్మకూర్, మార్కెట్ కమిటీలు కొనసాగుతున్నాయి. మార్కెట్ కమిటీ నామినేటెడ్ పోస్టుల భర్తీ విషయంలో గత ప్రభుత్వం మొదటిసారి రిజర్వేషన్ల వ్యవస్థను తీసుకువచ్చింది. అందుకు అనుగుణంగా నాయకులు పైరవీలు మొదలు పెట్టారు. అలాగే ఉమ్మడి జిల్లాలోని పలు ఆలయాలకు పాలక మండళ్ల ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. అందులో భాగంగా ఛైర్మన్, వైస్ చైర్మన్, కమిటీ సభ్యుల పోస్టుల కోసం హస్తం పార్టీ నేతలు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఇప్పటికే గద్వాల్‌లోని జోగులాంబ అమ్మవారి ఆలయంతో పాటు ఇతర ముఖ్యమైన ఆలయాల పాలక మండలి ఛైర్మన్ పదవుల కోసం పార్టీ ముఖ్య నేతల పైరవీల కోసం తిరుగుతున్నారు. ఇప్పటికే కొన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు హామీలు సైతం ఇచ్చారు. పదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత వచ్చిన అవకాశాన్ని వదులుకోవద్దని హస్తం క్యాడర్ భావిస్తోంది. దీంతో పదవుల కోసం నేతల చుట్టూ పోటాపోటీగా నాయకులు చక్కర్లు కొడుతున్నారు.




## ఆశా వర్కర్లకు నష్టం కలిగించే ఎగ్జామ్ పెట్టి నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలి

– సిఐటియు డిమాండ్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 13.** రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం కామారెడ్డి కలెక్టర్ ఆఫీస్ ముందు ఆశ వర్కర్లు ధర్నా చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి కే చంద్రశేఖర్ జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ ఆశ వరకు ఆశ వర్కర్లకు నష్టం కలిగించే ఎగ్జామ్ పెట్టే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని గత ప్రభుత్వం సమ్మె సందర్భంగా ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలు సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్రంలో ఆశ వర్కర్లు గిరిజన ప్రాంతంలో గత 33 సంవత్సరాలు మైదాన ప్రాంతంలో గత 19 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు ప్రారంభం నుండి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్ణయించిన అనేక ట్రైనింగ్లు పొందారు రిజిస్టర్స్ రాయడం సర్వేలు చేయడం ఆన్లైన్ పనిచేయడం బీపీ షుగర్ థైరాయిడ్ అన్ని రకాల జబ్బులు గుర్తిస్తున్నారు ప్రభుత్వం సప్లై చేస్తున్న మందులను ప్రజలకు అందజేస్తున్నారు తగిన జాగ్రత్తలు ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తున్నారు వీటితోపాటు గర్భిణీ బాలింతలు చిన్నపిల్లలకు ఇతర ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారు కరోనా అమ్మవారి కాలంలో కరోనా నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించినారు డబ్బులు హెచ్ ఓ డబ్బులు ఎచ్ఓ ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశ వర్కర్లకు అవార్డులు ప్రకటించింది ఎన్ని పనులు నిర్వహిస్తూ ఇంత సీనియార్టీ ఉన్న ఆశ వర్కర్లకు మళ్ళీ కొత్తగా ఎగ్జామ్ నిర్వహించి కొత్తగా ఆశల జ్ఞాపకశక్తిని మళ్లీ నిరూపించుకోవాలని చెప్పడం సమంజసం కాదు గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం దీన్ని నిర్ణయాన్ని చేసింది ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఆశలు పెద్ద ఎత్తున పోరాటాలు చేశారు దీంతో ప్రభుత్వం వెనక్కి తగ్గింది 2002 జూన్ 5న జరిగిన ఆశల టెలి కాన్ఫిడెన్స్ సమావేశంలో మాజీ హెల్త్ మినిస్టర్ హరీష్ రావు ఆశ ఎగ్జాములు రద్దు చేస్తున్నామని ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆశలకు మళ్లీ కొత్త సమస్యలు తేవడం న్యాయం కాదు ఆశల యొక్క జ్ఞాపకశక్తిని కొత్తగా నేర్పించుకుంటే ఒక్క సర్టిఫికెట్ కు 5000 రూపాయలు ఇస్తామని ప్రభుత్వం సర్కులర్లో తెలియజేసింది ఆశా వర్కర్లకు అందరికీ ₹5000 వర్తింపజేయాలి ఆశలు అనేక సంవత్సరాలు నుండి కనిస వేతనం 25వేల రూపాయలు ఇవ్వాలని తదితర సౌకర్యాలు కల్పించాలని ఈ అంశాన్ని పరిగణలకు తీసుకోకుండా కొత్తగా ఎగ్జామ్ రాసి పుత్రులైతే 5000 రూపాయలు బిక్షం చేస్తామండడం అన్యాయం ఎగ్జామ్ రాసిన వారికి అందులో ఎలాంటి ఉపయోగాలు లేవు పైగా ఎక్సమ్ రాసి పెయిన్ అయినవారిని ఎగ్జామ్ రాయడం పరిస్థితిలో ఉన్న ఆశలను తరువాత ప్రభుత్వం ఏమైనా చేసే అవకాశం అంటే పండక్కి తెలియచే ప్రమాదం లేకపోలేదని ఆశలు అభిప్రాయపడుతున్నారు కావున ఆశలకు నష్టం కలిగించే ఎగ్జామ్ పెట్టే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తక్షణమే ఉపసంహరించుకోవాలి అసెంబ్లీ ఎన్నికల ముందు ఆశల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఆ తర్వాత ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు ఆశా వర్కర్లకు ప్రతినెల రెండవ తేదీన పారితోషకాలు చెల్లించాలి గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశలకు ఇన్సూరెన్స్ యాభై లక్షలు చెల్లి ప్రకారం మట్టి ఖర్చులు 50లక్షలు రూపాయలు చెల్లిస్తూ సర్కులర్ జాబ్ చేయాలి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించాలి 2022.23.24 లెప్రసి సర్వే పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలి 2024 మార్చ్ 3 –5 వరకు చెల్లించాలి అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్ణయించిన డబ్బులు వెంటనే చెల్లించాలి టెంటు ఓపెన్ టెన్త్ ఇంటర్ .ఓపెన్ డిగ్రీ. డిగ్రీ .టెట్ .గ్రూప్ 1 గ్రూప్ 2 టైలర్ ఎగ్జామ్స్ సందర్భంగా ఆశలకు వేస్తున్న డ్యూటీలకు డబ్బులు చెల్లించాలి ఆశలపారితోషకాల గైడ్లైన్స్ భిన్నంగా ఏఎంసి ఎక్కువ కేసులు నమోదు చేయాలని ఆశలను వేధింపులకు గురి చేస్తున్న జిల్లా అధికారుల పైన చర్యలు తీసుకోవాలి గత ప్రభుత్వ హామీ ప్రకారం ప్రస్తుత సెలవులు కల్పిస్తూ వెంటనే జాబ్ చేయాలి ఆశలకు ప్రతి సంవత్సరం 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలి ఆశలకు ఆరు నెలలు వేదంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలి పారితోషకం లేని పనులు చేయించవద్దు డిపి షుగర్ టెస్టులు ఎన్సీడీ ఆధార్ ను ఆశలతో చేయించవద్దు ఆశలకు అనువారం తగ్గించాలి పని భారం తగ్గించాలి జాబ్ ఇవ్వాలి తదితరు న్యాయమైన డిమాండ్ ప్రభుత్వం పరిష్కరించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది స్థానిక సమస్యలు నా పరిధిలో ఉన్న ఈ పరిష్కరిస్తానని ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సమస్యలు ప్రభుత్వాన్ని పంపిస్తానని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కే రాజనర్సు ఆశ వర్కర్ జిల్లా అధ్యక్షురాలు ఇంద్ర జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశ్రీ పల్లవి విజయ పద్మ లావణ్య ప్రమీల చంద్రిక లతా అనిత కృష్ణవేణి శోభ మంజుల స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ టౌన్ ఏసిపి ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ట్రాఫిక్ పోలీసులు



**ప్రజాజ్యోతి కరీంనగర్ క్రైమ్:** కరీంనగర్ పట్టణంలోని పలుచోట్ల టౌన్ ఏసిపి నరేందర్ ఆధ్వర్యంలో గురువారంనాడు ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇట్టి స్పెషల్ డ్రైవ్ నందు డ్రైవింగ్ లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపే దాదాపు 40 మంది మైనర్లు పట్టుబడ్డారన్నారు. పట్టుబడిన వాహనాలను కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ట్రాఫిక్ నియమాలపై అవగాహన లేని మైనర్లచేత, తల్లిదండ్రులు వాహనాలు నడిపించుట ప్రోత్సహించవద్దన్నారు. చట్టాన్ని ఉల్లంఘించిన వాహన యజమానులపై కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయన్నారు.

## నట్టల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వాడాలి

– స్థానిక సంస్థల కలెక్టర్ శ్రీనివాసరెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 13.** పిల్లలలో నట్టల నివారణకు ఈ నెల 20 న 14 వ జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమంపై ఏర్పాటు చేసిన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ నులి పురుగులు ఉన్నట్లయితే రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి లేకపోవడం ,కడుపునొప్పి వంటి వాటితో బాధపడతారని అన్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో పేద పిల్లలు చెప్పులు లేకుండా నడవడం వల్ల వచ్చే అవకాశముందని అన్నారు. జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల లోపు 2,50,254 పిల్లలున్నారని గుర్తించడం జరిగిందని వారికి నులి పురుగుల దినోత్సవం సందర్భంగా ఈ నెల 20 న ఆల్బెండజోళ్ మాత్రలు వేయనున్నామన్నారు. రెండు సంవత్సరాల లోపు పిల్లలకు సగం మాత్ర, రెండు నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు ఒక మాత్రను నలిపి ఇవ్వాలని , 3 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలకు చప్పరించేలా వేయించాలని అధికారులకు తెలిపారు. ఈ మందులు వేసుకోవడం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ రావని, మధ్యాన్నం భోజనం చేసిన తరువాత పిల్లలు మాత్ర వేసుకునేలా అందరు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఏదేని కారణం చేత ఆ రోజు తప్పిపోయిన పిల్లలకు ఈ నెల 27 న మాప్ అప్ కార్యక్రమాన్ని నిర్వహించి మాత్రలు అందించాలని అన్నారు. అన్ని అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలలు, వసతి గృహాలలో ఏ ఒక్కరి ని విడిచిపెట్టకుండా మాత్రలు వేయాలని అన్నారు. ఇతర ప్రాంతాలు, రాష్ట్రాల నుండి వచ్చిన వారికి సైతం ఆల్బెండజోల్ మాత్రలు పిల్లలకు వేయించాలని, ఎట్టి పరిస్థితులలో మాత్రలు ఇంటికి తీసుకెళ్లేందుకు అనుమతించకుండా చూడాలని, ఇందుకు ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు ,స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు కృషి చేయాలన్నారు. మాత్రలు వేసుకున్న తర్వాత పిల్లలకు తాగునీటిని అందించాలన్నారు. ప్రభుత్వం అందించే ఆల్బెండజోళ్ మాత్రలు చాలా శ్రేష్ఠమైనవని, ఒక్క నులిపురుగు నివారణకే గాక ఎట్టి ఇన్ఫెక్షన్ లు రాకుండా ఈ మాత్ర పనిచేస్తుందని అన్నారు. ఇట్టి మాత్రలు వందశాతం పిల్లలు వేసుకునేలా జూన్ 20 న అందరు పిల్లలు పాఠశాలలు, కళాశాలలకు వచ్చేలా క్షేత్ర స్థాయిలో ముమ్మరంగా పర్యటించి పర్యవేక్షణ చేయాలన్నారు. అత్యవసర సమయంలో 108 అంబులెన్స్ అందుబాటులో ఉంచాలన్నారు. ఇట్టి కార్యక్రమంపై గ్రామ, మునిసిపల్ స్థాయిలో టాం టాం ద్వారా ప్రచారం చేయాలని, డిపిఓ, మునిసిపల్ కమీషనర్ల సూచించారు. పిల్లలు నులిపురుగుల బారిన పడకుండా ఉండేందుకు శుభ్రమైన నీటిని తాగడం, ఆహారంపై ఈగలు దోమలు ఆడకుండా సరైన ఆహారాన్ని తీసుకునేలా చేయడం, భోజనం చేసే ముందు, మరుగుదొడ్డిని ఉపయోగించిన తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పరిసరాలను శుభ్రంగా ఉపయోగించుకోవడం, బహిరంగ ప్రదేశాలలో మల విసర్జన లాంటివి చేయకుండా ఉండేలా ప్రజలలో, పిల్లలలో అవగాహన కల్పించాలని శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ప్రధానంగా జిల్లా సంక్షేమ అధికారి, విద్యాశాఖ అధికారి, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు అన్ని పాఠశాలలు ,కళాశాలలకు నులిపురుగుల నివారణ దినోత్సవం పై సమాచారాన్ని పంపడమే కాకుండా మాత్రలు వేయించే విధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి చంద్రశేఖర్, యెన్ సిడి ప్రోగ్రాం అధికారి శిరీష, డిపిఓ శ్రీనివాస్, ఎస్సి కార్పొరేషన్ ఈ డి దయానంద్, గిరిజన అభివృద్ధి అధికారి అంబాజీ, జిల్లా సంక్షేమాధికారి బావయ్య, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం, డీఈఓ, మెప్మా, మునిసిపల్ శాఖల నుండి ప్రతినిధులు, రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

## నరసింహ గౌడ్ పై అవిశ్వాస తీర్మానం పెట్టడం కాంగ్రెస్ నైతిక చర్య

– ఒక బీసీ బిడ్డను పదవి నుండి దింపి ఉన్నత వర్గానికి కట్టపెట్టడం సమంజసం కాదు

– మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

– లింగాల చౌరస్తాలోని భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేత



**నాగర్ కర్నూల్ జిల్లా (ప్రజా జ్యోతి ప్రతినిధి) జూన్ 13:**లి నీచమైన సాంస్కృతిని నైతిక చర్యలకు పాల్పడుతూ, కాంగ్రెస్ పార్టీ అచ్చంపేటలో అవలంబింప చేస్తుందని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, నాగర్ కర్నూల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా నిన్న అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్ పై అవిశ్వాస తీర్మానం పెట్టడానికి నిరసనగా ఈరోజు అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆధ్వర్యంలో లింగాల చౌరస్తాలోని భారతరత్నం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమ నాయకుడు, అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్ పై అవిశ్వాస తీర్మానం పెట్టడం కాంగ్రెస్ నైతిక చర్య అని, ఒక బీసీ బిడ్డను చైర్మెన్ పదవి నుండి దింపి ఉన్నత వర్గానికి చెందిన నాయకుడికి కట్టపెట్టడం సమంజసం కాదని మండిపడ్డారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజల మద్దతు మాకే ఉంది, అందుకే కాంగ్రెస్ పార్టీనే గెలిపించారంటూ ప్రగల్భాలు పలుకుతున్న అచ్చంపేట ఎమ్మెల్యే ప్రజల మద్దతుతోనే మున్సిపల్ పీఠాన్ని గెలుచుకోవాలి కానీ, పార్టీ ఫిరాయింపులతో కాదని ఆయన దుయ్యబట్టారు. అచ్చంపేట ఎమ్మెల్యే అక్రమ వసూళ్లు, ఇసుక దందాలకు పాల్పడుతూ సంక్షేమానికి సంక్షోభం చేస్తున్నారన్నారు ఆయన మండిపడ్డారు . కాంగ్రెస్ పార్టీ గెలిచిన నాటినుండి అచ్చంపేట నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు మరియు వారిపై దాడులు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అవిశ్వాస తీర్మానం పెడితే పెట్టారు కానీ చైర్మన్ పీఠాన్ని మాత్రం అగ్ర కులాలకు కాకుండా, అణగారిన వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు రమేష్ రావు, కుత్బుద్దీన్, పార్టీ సీనియర్ నాయకులు కేటి తిరుపతయ్య, చెన్నకేశవులు, చారకొండ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్, నాయకులు అమీనొద్దీన్, శంకర్ మాదిగ, గంట్ల సురేష్, బొడ్కానాయక్, వెంకటయ్య, కొర్ర వంశీనాయక్, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

# కరుణించని వరుణుడు.. ఆందోళనలో అన్నదాత..!

- సాధారణం కంటే తక్కువ వర్షాలు
- ముందుకు సాగని పంటల సాగు
- ఇప్పటికే పత్తి గింజలు పెట్టిన రైతులు
- వర్షాలు లేక ఆందోళనలో రైతులు





**జమ్మికుంట, జూన్13( ప్రజా జ్యోతి):** ఒకవైపు జూన్ నెల సగం అయిపోతున్న భానుడి భగభగలు మాత్రం ఇంకా తగ్గట్లేదు. ఎండలు మండిపోతుండటంతో పాటు.. వేడి గాలులు వీస్తుండటంతో సామాన్యులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మరోవైపు అన్నదాత ఆకాశంవైపే చూస్తున్నాడు.. వానాకాలం సీజన్ ప్రారంభమై పదిహేను రోజులు దాటుతున్నా వరుణుడు కరుణించడంలేదు..విత్తు విత్తుకునేందుకు అంతా సిద్ధం చేసుకొని కొందరు..పత్తి విత్తనం విత్తుకొని కొందరు రైతులు చినుకు కోసం ఎదురుచూపులు తప్పడం లేదు.ఈ ఏడాది వరుణుడు కరుణించక పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు..ప్రతి రోజు ఆకాశం మేఘావృతం అవుతున్నప్పటికీ వర్షాలు మాత్రం కురవడం లేదు. ఈ సమయంలో సాధారణానికి మించి వర్షాలు పడితే రైతులు విత్తనాలు విత్తుకునే వాళ్లు. జిల్లాలో ఈ సీజన్‌లో రైతులు 3,86,755 ఎకరాల విస్తీర్ణంలో వివిధ రకాల పంటలను సాగు చేయనున్నారని వ్యవసాయ శాఖాధికారులు అంచనా వేశారు.పత్తి పంటను సాగుచేసే రైతులు కొన్ని గ్రామాల్లో దుక్కులు దున్ని అచ్చు కొట్టి విత్తనాలు వేసి వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు...కొన్ని ప్రాంతాల్లో పత్తి గింజలు మొలిచి సరైన వర్షాలు లేక మొలకలు వాడి పోతున్నాయి..కొందరు మోటార్ల ద్వారా నీళ్లను కడుతూ ఉండగా, కొందరు స్ప్రింగ్లర్లను ఏర్పాటు చేసి తుంపర్ల సేద్యంతో పత్తి మొక్కలను కాపాడుకునే ప్రయత్నం చేస్తుండగా కొందరు మొక్కకి నీళ్లు పోస్తూ రైతులు కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు..వరి పంటను సాగు చేసే రైతులు మాత్రం వ్యవసాయ బావుల వద్ద వరి నార్లు పోస్తున్నారు. పత్తి, మొక్కజొన్న పంటలకు మంచి ధరలు పలకడంతో ఈ సీజన్‌లో ఆ రెండు పంటలను గత ఏడాది కంటే ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయాలని చూస్తున్నారు. ఇప్పటి వరకు వర్షాలు ఆశాజనకంగా పడకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.గత ఏడాది జూన్ ఆరంభం నుంచే వర్షాలు కురిశాయి..ఈ సమయానికి సాధారణానికి మించి వర్షాలు పడడంతో 60 వేల ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఆరుతడి పంటలను వేశారు. వర్షాలు కురియక పోవడంతో చెరువులు, కుంటలు నీళ్లు లేక వెలవెల బోతున్నాయి...శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో కూడా నీళ్లు లేవు. అసలు జలాశయాలు నిండుతాయా, నిండవా అనే డైలామాలో ఉన్నారు...ప్రతి ఏటా జూన్ మాసం నుంచే వర్షాలు ఆరంభమవుతాయి. జూలై, ఆగస్టు మాసాల్లో అత్యధికంగా కురుస్తాయి. జూన్‌లో కనీసం సాధారణ వర్షపాతమైనా నమోదైతే చాలు రైతులు పంటలను వేస్తారు. భారీ వర్షాలు కురిసేనాటికి పెరిగిన పంట దెబ్బతినకుండా ఉంటుంది. వర్షాలు ఆలస్యంగా కురిస్తే మాత్రం పంట దిగుబడులు తగ్గుతాయని రైతులు చెబుతున్నారు. నైరుతి రుతుపవనాలు బలంగా వీయడం లేదని, అవి మెత్తబడ్డాయని అధికారులు చెబుతున్నారు...పెట్టిన పత్తి గింజలు వృధాగా పోవద్దని త్వరగా వర్షాలు పడాలని రైతులు ఆ వరుణ దేవుడికి మొక్కుతున్నారు. వరుణుడు కరుణిస్తే తప్ప రైతుల బతుకు చిత్రం మారదు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**కొడంగల్ జూన్ 13 ప్రజా జ్యోతి న్యూస్::** కొడంగల్ మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత పోలీస్ వేర్ హౌస్ కార్పొరేషన్ చైర్మన్ ఆర్ గుర్నాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానుల మధ్యలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి జన్మదిన సాని పురస్కరించుకొని పలువురు ప్రముఖులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మాజీ ఎమ్మెల్యే ఆరు గుర్నాథ్ రెడ్డి స్వగృహానికి పెద్ద ఎత్తున తరలివచ్చి పూలమాలలతో శాలువాలతో ఘనంగా సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మొదటగా కేక్ కట్ చేసి కుమారుడు ప్రస్తుత కొడంగల్ మున్సిపల్ చైర్మన్ ఆర్ జగదీశ్వర్ రెడ్డి కి కేక్ తినిపించారు అనంతరం తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చిన వారందరికీ ఆప్యాయంగా పలకరిస్తూ అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కటకం శివకుమార్ గుప్తా, మాజీ సర్పంచ్ గౌసన్, కొడంగల్ మండల మైనారిటీ అధ్యక్షుడు ఆసిఫ్ ఖాన్, గుర్నాథ్ రెడ్డి అనుచరులు, బాల్రాజ్ , జయ తీర్థ చారి , తదితరులు పాల్గొన్నారు.



# గుట్టుగా.. గుట్కా దందా

– విరివిగా లభ్యమవుతున్న గుట్కాలు

– పోలీసుల కళ్లగప్పి క్రయవిక్రయాలు జరుపుతున్న గుట్కా మాఫియా



**రామగిరి, జూన్ 13 (ప్రజాజ్యోతి) :** రామగిరి మండలంలోని గ్రామాల్లో నిషేధిత గుట్కా విక్రయాలకు అడ్డుకట్ట పడటం లేదు. గుట్కా మత్తులో యువత భవిష్యత్తు చిత్తయిపోతోంది. చట్టాల్లోని లోసగులు ఇంటి దొంగల సహకారంతో మండలంలో కొందరు యదేచ్ఛగా గుట్కా దందాను కొనసాగిస్తున్నారు. విచ్చలవిడిగా గుట్కా ప్యాకెట్లు మండల పరిధిలోని కిరాణా పాన్ షాప్ ల్లోకి వస్తున్న సంబంధిత శాఖల అధికారులు వీటిని నియంత్రించలేకపోతున్నారు. రాష్ట్రంలో గుట్కా విక్రయాలు నిషేధం అమల్లో ఉంది. అయితే పక్క రాష్ట్రాల్లో గుట్కా విక్రయాలకు అనుమతులున్నాయి. దీంతో అక్కడి నుంచి జిల్లాకు చెందిన గుట్కా మాఫియా పెద్ద మొత్తంలోనే గుట్కాను ఆయా మండలాలకు, గ్రామాలకు తీసుకొచ్చి కిరణాషాప్‌లకు, పాన్షాప్‌లకు అమ్ముతున్నారు. ఈ వ్యాపారం నెలలో కోట్ల లావాదేవీలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. గతంలో గుట్కాపై ఉరుకులు పరుగులతో పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకునేవారు. ప్రస్తుతం ఆ వేగం తగ్గినట్లు కనిపిస్తుంది. గుట్కాపై పోలీసులు పూర్తిస్థాయిలో తనిఖీలు లేకపోవడంతో దీని మాఫియా యదేచ్ఛగా ఈ దందాను సాగిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రతిరోజు గుట్కా ప్యాకెట్ల కేసులు జిల్లాలో నమోదు అవుతూనే ఉన్న వారి కళ్ళు గప్పి రూ. లక్షల్లో ఈ దందా సాగిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం మండల కేంద్రంతోపాటు చుట్టుపక్కల గ్రామాల్లో కిరాణా షాపులు మొదలుకొని చిన్నచిన్న దుకాణాలలో కూడా గుట్కా ప్యాకెట్లు విరివిగా లభిస్తున్నాయి.

**పక్క రాష్ట్రాల నుండి సరఫరా :**

పక్క రాష్ట్రాల నుంచి గుట్కా మాఫియా చాలా సులువుగా వాటిని తీసుకొని వస్తున్నారని వాదనలు వినిపిస్తున్నాయి. మంథని నియోజకవర్గంలో రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుండి గుట్కా ప్యాకెట్లను జిల్లా కేంద్రంతో పాటు వేరే పట్టణాలకు తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది. అక్కడి నుంచి గ్రామాలకు తరలిస్తున్నారు. గుట్కాను రవాణా చేసే అక్రమార్కులు వీటిని పోలీసుల కంటపడకుండా తీసుకుని వస్తున్నారు. జిల్లాలోని కిరాణ షాపులకు వీటిని తరలించి విక్రయాలు సాగిస్తున్నారు. కొందరు మాఫియాగా మరి దీన్నే వృత్తిగా మార్చుకోని నేరుగా షాపులకు డెలివరీ చేస్తున్నట్లు తెలుస్తోంది. పక్క రాష్ట్రాల్లో రూ. 2 కు దొరికితే గుట్కా ప్యాకెట్‌ను ఇక్కడ అవసరాన్ని బట్టి రూ 10 నుంచి.. 20 వరకు విక్రయిస్తూ మాఫియా ముఠా భారీ మొత్తంలో డబ్బులు సంపాదిస్తుంది. ఇంత పెద్ద మొత్తంలో ఆదాయం ఉండడంతో సరఫరాదారులు పట్టుబడిన, కేసులైనప్పటికీ బెయిలు పొంది అదే దందాను మళ్లీ కొనసాగిస్తున్నారనీ, గుట్కా మాఫియాకు ఇంటి దొంగల సహకారం కూడా ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోలీసులు ఉన్నత స్థాయి అధికారులు దీనిపై నిఘా ఉంచిన వారి కళ్ళు గప్పి విక్రయాలకు సహకరిస్తున్నారనీ, ఇప్పటికైనా గుట్కా విక్రయాలను అరికట్టేందుకు సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

### మానకొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో (15)

### ఎల్ఎండి పోలీస్ స్టేషన్ల పరిధిలో (09) అక్రమంగా

# ఇసుక తరలిస్తున్న మొత్తం 24 ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

– ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులు మొత్తం 34 మందిపై కేసు నమోదు

– కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ



**ప్రజాజ్యోతి కరీంనగర్ క్రైమ్:** కరీంనగర్ రూరల్ డివిజన్ పరిధిలో గల అలుగునూర్ మరియు రేణికుంటల వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న 24 ట్రాక్టర్లను పట్టుకుని వాటిని సంబంధిత పోలీస్ స్టేషన్లకు తరలించామని కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. అక్రమ తరలింపుకు బాధ్యులైన డ్రైవర్లు, ట్రాక్టర్ల యజమానులైన తిమ్మాపూర్ మండలం ఎల్.ఎం.డి. పోలీస్ స్టేషన్ పరిధిలోని రేణికుంట గ్రామానికి చెందిన గోనెల సంపత్,బొంగొని రాజు, ఇరుగదిండ్ల సమ్మరాజు, ఇరుగదిండ్ల సారయ్య , బోయిని అనిల్ రాజు , పల్లపు ఎల్లయ్య , కొత్తపల్లి కి చెందిన మార్క అభిషేక్ , ఎల్కతుర్తి జితెందర్ , నోముల వెంకటస్వామిలపై కేసులు నమోదు చేశారు. మానకొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలైన వేగురుపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమాని గాజుల రాజేశ్వరి , డ్రైవర్ సుంక అజయ్ , ఎత్తవేణి శ్రీనివాస్ , రాపాక రాజ్ కుమార్ , ముంజ రమేష్, కీర్తి సంపత్ , కొమిరె ప్రణయ్ వంశీ , చింతకాయల అనిల్ , మామిడి అంజయ్య , కనుకుంట్ల రాజు , అడ్డు వెంకటేష్ , చింతకాయల రాజశేఖర్ , లింగాపూర్ గ్రామానికి చెందిన గౌరెల్లి హరితేజ , దాడి ఎల్లయ్య , ఆవుల గణేష్ , శ్రీనివాస నగర్ కు చెందిన దురుముట్ల అనిల్ , అనవేని కుమార్ , లక్ష్మీపూర్ కు చెందిన చుక్క రమేష్, కల్వ రవి లు , విలాసాగర్ కి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్న మొహమ్మద్ అజీమ్ , సదాశివపల్లికి చెందిన కౌటం రమేష్ , మానకొండూరుకు చెందిన నెల్లి రాజశేఖర్ మరియు వెల్ది గ్రామానికి చెందిన రుద్రవరం జంపయ్యలపై మొత్తం 34 మంది పై ఐపీసీ సెక్షన్ 379, 21(4) మైన్స్ అండ్ మినరల్స్ ఆక్ట్ తో మరిన్నిసెక్షన్ల కింద కేసులు నమోదు చేశామని రూరల్ ఏసీపీ తెలిపారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత

– 4361.66 కోట్ల వార్షిక రుణ ప్రణాళికను ఆమోదించిన జిల్లా సమీక్ష కమిటీ

– పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్, చిన్నా రెడ్డి, లోక్ నాథ్ రెడ్డి, మేఘా రెడ్డి




**వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 13(ప్రజా జ్యోతి):** వనపర్తి జిల్లా అభివృద్ధికి 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 4361.66 కోట్ల వార్షిక రుణ ప్రణాళిక కమిటీ ద్వారా ఆమోదించినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన బ్యాంకర్ల జిల్లా స్థాయి సంప్రదింపులు, జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశానికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నా రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆర్. లోక్ నాథ్ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూపొందించిన రుణ ప్రణాళికను కమిటీ ఆమోదించినది. గత సంవత్సరం 2368.04 వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాన్ని సాధించగా ఈ సంవత్సరం మరో 1993.62 కోట్లు అదనంగా కలిపి 4361.66 కోట్ల వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. ఇందులో ప్రాధాన్యత రంగాలకు 3961.06 కోట్లు కేటాయించడం జరిగింది. వనపర్తి జిల్లా వ్యవసాయ రంగం పై అధికంగా ఆధారపడి ఉన్నందున వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ 3454.95 కోట్లు అనగా 79.21 శాతం కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇందులో పంట రుణాలకు 2461.02 కోట్లు, వ్యవసాయ టర్మ్ లోన్ కింద 571.80 కోట్లు, మౌళిక సదుపాయాల కల్పనలో 96.01, అనుబంధ కార్యకలాపాలకు రూ. 326.12 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. యం.ఎస్.యం. ఈ సెక్టార్ కింద రూ. 353.84 కోట్లు రుణాలు ఇవ్వనున్నారు. ఇతర ప్రాముఖ్యత కలిగిన సెక్టార్ కు 152.27 కోట్లు కేటాయించగా ఇందులో విద్యా రుణాలు 22.95 కోట్లు, గృహ నిర్మాణాలకు రూ. 112 కోట్లు కేటాయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లు ఈ రుణ ప్రణాళిక ప్రకారం లక్ష్యాలను చేరుకోవాలని, జిల్లాలో మంచి వర్షాలు కురుస్తున్నాయనీ, రైతులకు ఉదారంగా రుణాలు అందించి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలన్నారు. గ్రామీణ స్థాయిలో రైతులకు ఆర్థిక లావాదేవీల పై అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. రైతులు పంట రుణాలు రెన్యువల్ చేసుకోలేక చాల నష్టపోతున్నారని అన్నారు. రైతు వేదికలను ఉపయోగించుకొని, వ్యవసాయ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఫైనాన్షియల్ లిటరసీ క్యాంపులు నిర్వహించాలని సూచించారు. క్రాప్ లోన్ మంజూరు కొరకు గ్రామ గ్రామస్థాయిలో మేళా నిర్వహించాలని సూచించారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు ఉదారంగా రుణాలు అందించి వారి ఆర్థిక స్వావలంబనకు నిబద్ధతతో కృషి చేయాలని సూచించారు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నా రెడ్డిఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు బ్యాంకర్లు తమవంతు సహకారం అందించి జిల్లా అభివృద్ధిలో అన్ని బ్యాంకులు సమానంగా భాగస్వాములు కావాలని సూచించారు. గత రబీ సీజన్ లో సాగు నీటి లభ్యత సక్రమంగా లేకపోవడం చేత లక్ష్యం మేరకు పంటలు పండించలేకపోయామని, వానాకాలంలో రైతులకు బ్యాంకు ద్వారా పూర్తి సహకారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం రైతు రుణ మాఫీ కి త్వరలోనే క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేయ-ంబోతుందని, రుణమాఫీ కాగానే బ్యాంకులకు రైతు రుణ బకాయలు జమ అవుతాయన్నారు. జిల్లాలో ఆహార శుద్ధి కేంద్రాల ఏర్పాటుకు రైతులను ప్రోత్సహించి అందుకు సరిపడ రుణాలు అందించాలని సూచించారు. మామిడిమాడ లో బ్యాంకింగ్ సేవలు నెలకొల్పేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆర్. లోక్ నాథ్ రెడ్డి ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆర్. లోక్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పాల ఉత్పత్తి పెంచేందుకు రైతులకు రుణాలు అందించాలని కోరారు. జిల్లాలో పాల ఉత్పత్తికి ఎన్నో అవకాశాలు ఉన్నా జిల్లా ప్రజల అవసరాలకు ఇతర రాష్ట్రాల నుండి తెప్పించుకోవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. పాల డైరీని అభివృద్ధి చేసే విధంగా రైతులకు రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని సూచించారు. స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్న శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఇళ్లు నిర్మించుకునేందుకు ఉదారంగా రుణాలు మంజూరు చేయాలని, ఏమైనా సాంకేతిక ఇబ్బందులు వస్తే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు రావాలని బ్యాంకర్లను సూచించారు. పాల ఉత్పత్తి దారులతో సమావేశం నిర్వహించి వారికి ఉన్న ఇబ్బందులను తెలుకొని జిల్లాలో పాడి పరిశ్రమ అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఆహార శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు రైతులకు అవగాహన కల్పించి రుణాలు మంజూరు చేసి ప్రోత్సహించాలని తెలియజేశారు. ఈ సమావేశానికి లీడ్ బ్యాంక్ మేనేజర్ అమోల్ పవార్ కన్వీనర్ గా వ్యవహరించగా ఆర్.బి. ఐ నుండి ఎల్.డి. ఓ పల్లవి, నాబార్డ్ ఏ.జి.యం. మనోహర్ రెడ్డి, కే.వి.కే. సైటిస్ట్ దాదాసాహెబ్ ఖోగారే, యునియన్ బ్యాంక్ డిప్యూటీ రీజినల్ హెడ్ శ్రీనివాస్ మూర్తి, ఎస్.బి. ఐ ఎ.జి.యం , అన్ని బ్యాంకుల మేనేజర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పాటుతో మహిళ కూలీ మృతి

– మరో యువతికి తీవ్ర గాయాల







**తాండూరు జూన్ 13 ప్రజా జ్యోతి :-** పిడుగు పాటుకు గురై ఓ మహిళ కూలీ మృతి చెందగా మరో యువతికి తీవ్ర గాయాలైన ఘటన గురువారం రోజు కరణ్ కోట్ గ్రామ శివారులో చోటు చేసుకుంది .కరణ్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి, కుటుంభ సభ్యులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. కోడంగల్ నియోజకవర్గం దుద్యాలకు చెందిన మధులత(21)ను గ్రామానికి చెందిన పర్తు మహేష్ అనే యువకుడితో ఏడాది క్రితం వివాహము జరిగిందని చెప్పారు. కూలి పనుల కోసమని గురువారం గ్రామ శివారులోని సర్వే నంబర్ 279 వెళ్లగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడటంతో ఓ చెట్టు కింద కూర్చున్నారు. అంతలోనే ఉరుములు మెరుపులు రాగ ఒక్కసారిగా పిడుగు పడటంతో ఓ మహిళ అక్కడికక్కడ మృతి చెందగా మరో యువతీకి తీవ్ర గాయాలు అయినట్లు చెప్పారు. గమనించిన హస్తానికులు కరెంటు పోలీసులకు సమాచారమే ఇవ్వడంతో పాటు చికిత్స నిమిత్తం తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని చెప్పారు. అప్పటికే పర్తు మధులత అనే మహిళా అక్కడికక్కడే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మరో యువతి దస్తమ్మకు తీవ్రగాయాలై ప్రాణాలతో బయటపడిందన్నారు. మధులత మరణంతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు నెలకొన్నాయి. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ శరణు బసప్ప, గ్రామ నాయకులు జిల్లా ఆసుపత్రికి చేరుకుని కుటుంబాన్ని పరామర్శించారు. మరోవైపు జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు కరణ్ కోట్ ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపారు.

## సైబర్ నేరలపై, డ్రంక్ అండ్ డ్రైవ్ చట్టాలపై అవగాహన కార్యక్రమం

– బాల్య వివాహలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

– ఎస్ఐ రమేష్ కుమార్



**బషీరాబాద్ జూన్ 13 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం మంతటి గ్రామంలో గురువారం రోజు చిల్డ్రన్ మ్యారేజ్, ట్రాఫిక్, 100డైల్స్, యాక్సిడెంట్ కేస్, సైబర్ క్రైమ్, డ్రంక్ అండ్ డ్రైవ్, పోక్స్ కేస్, వంటి చట్టాలపై వికారాబాద్ జిల్లా పోలీస్ కళాజాత బృందం చక్కటి సాంగ్స్, మాటల ద్వారా గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంలో ఎస్ఐ రమేష్ కుమార్ మాట్లాడుతూ చిన్నపిల్లలకు బాల్యవిహాలు చెయ్యదు , ప్రతి ఒక్కరు బైక్ నడపే వాళ్ళు హెల్మెంట్ తప్పకుండా ధరించాలి, మైనర్ బాలురులకు బైకులు ఇవ్వద్దు, ఇచ్చినచో యజమానిపై పైన కేసులు వేయబడుతుంది, సైబర్ నేరగల ద్వారా ఫోన్లో ఓటిపి చెప్పు అనే అమాయకుల ద్వారా డబ్బులు లాగేసుకోవడం జరుగుతుంది, డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే యాక్సిడెంట్లు అయి కుటుంబాలు రోడ్ల పాలవుతున్నాయి తాగి బండ్లు నడపద్దని అన్నారు, ఇష్టం వచ్చినట్లు 100 నెంబర్ చేయవద్దు మీరు ఆపదలో ఉన్నప్పుడు మాత్రమే వాడుకోవాలని ఎస్సై తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ, వేణుగోపాల్ గౌడ్, పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు ఎంపీటీసీ శ్రీధర్, మహేందర్ రెడ్డి, సురేష్, హనుమంత్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# మెడికల్ కిట్లతో చిన్నారులకు ఆరోగ్య భద్రత

– ఎంపీపీ కొప్పు సుకన్య భాష

– ఐసిడిఎస్ ద్వారా అంగన్వాడీ టీచర్లకు చీరలు, మెడికల్ కిట్లు పంపిణీ



**యాచారం, జూన్ 13 (ప్రజాజ్యోతి):** మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం సిడిపిఓ శాంతశ్రీ అధ్యక్షతన గురువారం మండలంలోని అంగన్వాడి టీచర్లకు చీరలు (యూనిఫామ్స్) మెడికల్ కిట్ల పంపిణీని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కొప్పు సుకన్య భాష, జడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, ఎంపీడీవో నరేందర్ రెడ్డి పాల్గొని అంగన్వాడి టీచర్లకు చీరలు, మెడికల్ కిట్లు పంపిణీ చేశారు. అంగన్వాడీల్లో చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు అత్యవసర సమయాల్లో అత్యవసర ప్రథమ చికిత్స అందించేందుకు మెడికల్ కిట్లు దోహదపడడంతో పాటు ఆరోగ్య భద్రత చేకూరనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం సిడిపిఓ శాంతశ్రీ మాట్లాడుతూ మెడికల్ కిట్లలో 11 రకాల మందులు అందుబాటులో ఉంటాయని వాటిని ఏ విధంగా ఎంత మోతాదులో వాడాలో ఎలాంటి జాగ్రత్తలు వహించాలో తెలపడంతో పాటు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు వహించాలో వివరించారు. కార్యక్రమంలో వైద్యాధికారి విజయ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు తులసి, అరుణ, టీచర్లు పాల్గొన్నారు.

# ఇతర జిల్లాల ఉపాధ్యాయులతో భర్తీ అన్యాయం

– సేవ్ ఉద్యమ సంస్థ నిరుద్యోగ ప్రతినిధులు – జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి అందజేత

– అక్రమ బదిలీలను వెంటనే రద్దు చేయాలి



**యాచారం, జూన్ 13 (ప్రజాజ్యోతి):** జిల్లాలోని ఉపాధ్యాయ ఖాళీలను అక్రమంగా ఇతర జిల్లాల ఉపాధ్యాయులతో భర్తీ చేయడం అన్యాయమని విద్యాశాఖలో అక్రమంగా జరిగిన బదిలీలను వెంటనే రద్దు చేయాలని నిరుద్యోగ ప్రతినిధి గొడ్కొండ్ల ప్రవీణ్ ఆధ్వర్యంలో సేవ్ రంగారెడ్డి ఉద్యమ సంస్థ నిరుద్యోగ ప్రతినిధులు గురువారం జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డిని కలసి వినతి అందజేశారు. జిల్లాలోని ఖాళీ ఉపాధ్యాయ పోస్టులన్ని ఇతర జిల్లా ఉపాధ్యాయుల అక్రమ బదిలీలతో నిండిపోయాయని ఇవన్నీ నిరుద్యోగ యువకులకు న్యాయంగా దక్కాల్సిన ఖాళీ పోస్టులు అన్నారు. అక్రమంగా బదిలీపై వచ్చిన వారిని తిరిగి వెనక్కి పంపాలని జిల్లా నిరుద్యోగ యువకులకు న్యాయం చేయాలని గత అక్టోబర్లో హైకోర్టు స్టే తీసుకొచ్చారని గుర్తు చేశారు. అక్రమ బదిలీల వల్ల జిల్లాలో 500 మంది నిరుద్యోగులు ఉద్యోగాలు కోల్పోతున్నారని అన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఉపాధ్యాయ ప్రమోషన్లు బదిలీలు ఆగిపోయాయని ప్రత్యేక దర్యాప్తు సంస్థలచే విచారణ జరిపించి నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. లేని క్రమంలో నిరుద్యోగులతో భారీ ఎత్తున ధర్నాలు చేపడతామని పేర్కొన్నారు.

# ఆపదలో ఉన్న ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా నిలుస్తాం

– బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి రూ. 3లక్షల

ఆర్థిక సాయం అందజేసిన జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి



**షాబాద్ ప్రజా జ్యోతి(13.06.2024)** ఆపదలో ఉన్న ప్రతి టిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి అప్పన్న హస్తం అందించి ఆదుకుంటామని జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి తెలిపారు. షాబాద్ మండలంలోని అంతారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఈగ సురేందర్ రెడ్డి గత కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి గతంలో ఇచ్చిన మాట ప్రకారం గురువారం షాబాద్‌లో సురేందర్ రెడ్డి కుటుంబానికి తన వంతు సహాయంగా రూ. 3 లక్షలు అందజేశారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ బీమా డబ్బులు రూ. 2లక్షలు గతంలో అందజేసినట్లు తెలిపారు. ఆపదలో ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తను ఆదుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కోట్ల మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు మధుసూదన్ రెడ్డి, శ్రీరాంరెడ్డి, జంగయ్య తదితరులున్నారు.

# ఈదురు గాలుల బీభత్సం

**శివ్వంపేట ప్రజాజ్యోతి:** శివంపేట మండలం లోని రత్నాపూర్ కొత్తపేట్ లింగోజిగూడ రుప్లా తండా గ్రామపంచాయతీ పరిధిలో గురువారం సాయంత్రం భారీ ఈదురు గాలులతో వడగండ్ల వాన కురిసింది,రుప్లా తాండాకు చెందిన కిషన్,తండ్రి పౌర్య,రేకుల ఇల్లు భారీ ఈదురుగాలులకు ఇంటి పైకప్పు ఎగిరిపోయిందని స్థానికులు



తెలిపారు,శివంపేట మండలం లోని రత్నాపూర్ కొత్తపేట్ లింగోజిగూడ రుప్లా తండా గ్రామపంచాయతీ పరిధిలో గురువారం సాయంత్రం భారీ ఈదురు గాలులతో వడగండ్ల వాన కురిసింది,రుప్లా తాండాకు చెందిన కిషన్,తండ్రి పౌర్య,రేకుల ఇల్లు భారీ ఈదురుగాలులకు ఇంటి పైకప్పు ఎగిరిపోయిందని స్థానికులు తెలిపారు,

# విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి

– కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యా విజేందర్ రెడ్డి

– సాయినగర్ కాలనీలో ఎస్ఎస్ బ్లూమ్స్ స్కూల్ ప్రారంభం



**ఇబ్రహీంపట్నం, జూన్ 13 (ప్రజాజ్యోతి) :** పెద్ద అంబర్పేట్ మున్సిపల్ పరిధిలోని 4 వ వార్డు సాయినగర్ కాలనీలో నూతన ఎస్ఎస్ బ్లూమ్స్ స్కూల్ ను స్థానిక కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యా విజేందర్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విధ్యార్థులకు చక్కటి క్రమశిక్షణతో కూడిన విద్యాబుద్ధులను నేర్పించాలని విద్యార్థులను జీవితాలను తీర్చిదిద్దడానికి ప్రైవేట్ స్కూల్స్ నెలకొల్పడం అభినందనీయమన్నారు. అతి తక్కువ ఫీజులతో మెరుగైన విద్యను అందించాలన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో కష్టపడి చదివి తమ బంగారు భవిష్యత్తును చక్కదిద్దుకోవాలని ఇందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థులు ఫోన్లు, టీవీలకు దూరంగా ఉండాలన్నారు. వ్యవస్థాపకులు సురేష్, శేకర్ రెడ్డి, విద్యార్థులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఉన్నారు.

# కొత్తపల్లి గ్రామంలో చిరుత పులి దాడిలో గాయపడిన శేఖర్





**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జూన్ 13 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో గిరిజన ఆశ్రమ పాఠశాల దగ్గరలో చిరుత దాడిలో వ్యక్తి గాయపడ్డ ఘటన గురువారం రాత్రి వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఘటన చోటుచేసుకుంది. గాయపడిన వ్యక్తి పెంటల శేఖర్(33) తెలిపిన వివరాల ప్రకారం.. చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ సమీపంలో బాత్రూం కోసం వెళ్లిన శేఖర్ పై చిరుత దాడి చేయడంతో అతనికి రక్త గాయాలు కావడంతో నవపేట్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స చేయడం జరిగింది. దీంతో గ్రామ–స్తులు భయాందోళన గురవుతున్నారు. ప్రాణాపాయం లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్న స్థానికులు. చిరుత అడవిలోకి వెళ్లినట్లు తెలిపారు. అటవీ శాఖ అధికారులు స్పందించి చిరుత ఆనవాళ్లను గుర్తించి బోన్ లో బంధించి తీసుకువెళ్లాలని స్థానిక ప్రజలు తెలిపారు.

# సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలి

– మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న



**హుస్నాబాద్, జూన్ 13 (ప్రజా జ్యోతి):** రానున్న వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. గురువారం పురపాలక సంఘ ఆధ్వర్యంలో పురపాలక సంఘ చైర్పర్సన్ ఆకుల రజిత వెంకన్న అధ్యక్షతన వార్డు కౌన్సిలర్లకు, కోఆప్షన్ మెంబర్లకు, వైద్య బృంద అధికారులకు, మున్సిపల్ అధికారులకు, వార్డ్ ఆఫీసర్లకు, మెప్మా రిసోర్స్ పర్సన్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి వార్డులో ఎక్కడైతే నీటి నిలువ ఎక్కువగా ఉంటుందో ఆ ప్రదేశాలను గుర్తించాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఇంటిలో ఉన్న కూలర్లలో, టైర్లలో, నిల్వ ఉన్న వాటర్ ని తొలగించేటట్టు ప్రజలకు అవగాహన కనిపించాలని కోరారు. త్రాగు నీటిని వృధా చేయకుండా ఆన్ ఆఫ్ సిస్టం ఏర్పరచుకునేలా ప్రజలకు తెలియ జేయాలన్నారు. ఓపెన్ ప్లాట్స్ లలో వాటర్ నిలువ ఉన్న యజమానులకు నోటీసులు ఇవ్వాలని, డ్రైనేజీలో వాటర్ నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిల్వ ఉన్న వాటర్ లో ఆయిల్ బాల్స్ వేయించి దోమల నివారణను అరికట్టడానికి నిల్వ ఉన్న వాటర్ లో స్ప్రే చేయాలని సూచించారు. ఇంటి వద్దనే తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించాలని తెలిపారు. మున్సిపల్ సిబ్బంది, వైద్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది అందరూ కలిసికట్టుగా పనిచేసి హుస్నాబాద్ పట్టణ ప్రజలను సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ అనిత రెడ్డి, కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నిఖిత, కౌన్సిలర్లు స్వర్ణలత, పద్మ,, దొడ్డి శ్రీనివాస్, వల్లపు రాజు, బొజ్జ హరీష్, కోఆప్షన్ మెంబర్ అయూబ్, మునిసిపల్ అధికారులు, వైద్యాధికారులు, అంగన్వాడి సూపర్వైజర్ కవిత, వార్డ్ ఆఫీసర్లు, మెప్మా రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

## బంజారా భవన్ నిర్మాణంకు అడ్డంకులు సృష్టిస్తున్న బడా నాయకులు

– అక్రమ నిర్మాణాలను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం




**హుస్నాబాద్, జూన్ 13 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ లో 2 కోట్ల నిధులతో నిర్మిస్తున్న బంజారా భవన్ నిర్మాణానికి అడ్డంకులు సృష్టిస్తున్న బడా నాయకుల వైఖరిని గిరిజన సంఘం నాయకులు తప్పుబట్టారు. బంజారా భవన్ వెళ్లే రోడ్డుకు అడ్డంగా రాత్రికి రాత్రే ఇండ్లు నిర్మిస్తున్నారని మండిపడ్డారు. ఈ విషయాన్ని గిరిజన నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి వెంటనే అక్రమ నిర్మాణాలను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అక్రమ నిర్మాణాల విషయమై గురువారం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ కు గిరిజన నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. మంత్రి చూపిన చొరవకు గిరిజన నాయకులు ధన్యవాదాలు తెలిపారు. రోడ్డు నిర్మాణంతో పాటు బంజారా భవన్ నిర్మాణానికి మరిన్ని విధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మాలోతు సత్యం నాయక్, గిరిజన అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూక్య వీరన్న నాయక్, మాలోతు శ్రీనివాస్ నాయక్, మాజీ కౌన్సిలర్ లక్ష్మణ్ నాయక్ పాల్గొన్నారు.

## వినతిపత్రం అందజేత



**చేర్యాల ప్రజాజ్యోతి :** నాగపురి గ్రామంలోని నల్ల పోచమ్మ దేవాలయం సర్వే నెంబర్ (831) లో (22)గుంటలు, శభాష్ గూడెం లోని వీరభద్ర స్వామి దేవాలయం సర్వే నంబర్ (705) లో 7-30 గుంటలు కాపాడాలని రెండు గ్రామాల ప్రజలు పార్టీలకతీతంగా డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. కొంతమంది ప్రజా ప్రతినిధులు దేవాలయాల భూములను కబ్జా చేయాలని చూశారు, అట్టి భూములు దళారుల దగ్గర ఉండకూడదని, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్ము రవి, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ పర్పాటక%శీ% లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజపేట జాను, గూడపు మహేష్, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి కాపాడాలని అన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సిద్దులు, దాసరి శ్రీశైలం, శ్రీరాముల కనకయ్య, గంజి కనకయ్య, బాదాసు యాదగిరి, యారబోయిన శ్రీశైలం, యామి రాజు, ఏదుగుల కనకయ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## ఎడ్ల గురువారెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయం

– సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి** :తెలంగాణ సాయుధ పోరాట యోధుడు,స్వాతంత్ర్య సమర యోధుడు,సిద్దిపేట మొట్ట మొదటి శాసనసభ్యులు ఎడ్ల గురువారెడ్డి సేవలు,అభివృద్ధి మరవలేనివని, చిరస్మరణీయంగా గుర్తిండిపోతాయని మాజీ ఎమ్మెల్యే సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, చాడ వెంకటరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కడవేర్గు మంజుల రాజనర్సు లు అన్నారు..గురువారం రోజున ఎడ్ల గురువారెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారుఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట ప్రాంతం అభివృద్ధి చెందిందంటే మొదట బీజం వేసింది ఎడ్ల గురువారెడ్డి అని,ఆయన మొట్టమొదటి ఎమ్మెల్యేగా ఎన్నికైన తరవాత సిద్దిపేటకు కరెంటు తీసుకువచ్చారని,అదే విధంగా పేద విద్యార్థులకు,మారుమూల గ్రామాల వారికి ఉన్నత విద్య అందాలని సిద్దిపేటకు డిగ్రీ కళాశాలను మంజూరు చేపించి స్థాపించారని ఆయన గుర్తు చేశారు.ఎమ్మెల్యే గా,ఎమ్మెల్సీ గా పని చేసినప్పటికీ సాదాసీదా జీవితాన్ని గడిపారని,అదే విధంగా తన కు వచ్చిన వేతనాన్ని డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఇచ్చే వారని, తన పదవి దిగిన తర్వాత వచ్చిన పెన్షన్ ను భారత కమ్యూనిస్టు పార్టీకి ఇచ్చే వారని, ప్రజలకోసం, సిద్దిపేట ప్రాంతం కోసం నిరంతరం ఆలోచించిన గొప్ప నాయకులు ఎడ్ల గురువారెడ్డి అని కొనియాడారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ,ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, ప్రెస్ అకాడమీ జిల్లా అధ్యక్షులు రంగాచారి, మాజీ జెఏసి చైర్మన్ పాపయ్య, సిపిఐ సీనియర్ నాయకులు ఎడ్ల వెంకటరామిరెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కిష్టపురం లక్ష్మణ్, కనుకుంట్ల శంకర్ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈరి భూమయ్య, పిట్ల మల్లేశం,ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్ నాయకులు బేక్కంటి సంపత్, బిక్షపతి, ప్రసన్నకుమార్, సుధాకర్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పొట్లపల్లిలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



**హుస్నాబాద్, జూన్ 13 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను హుస్నాబాద్ వైస్ ఎంపీపీ దేవసాని నిర్మల నరసింహారెడ్డి, ఆర్ఐ రాజయ్య లు గురువారం పంపిణీ చేశారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంక చందు, గ్రామ శాఖ అధ్యక్షులు గాలి పెళ్లి శ్రీనివాస్, మార్క్ అనిల్ గౌడ్, మాజీ సర్పంచ్ చంద్రమౌళి, దామోదర్ రెడ్డి, సుక్క సంపత్, కూరెళ్ళ లక్ష్మీనారాయణ, గ్రామ ప్రజలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బాలవికాస ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు

– బాలవికాస రాష్ట్ర వాటర్ ప్లాంట్ల ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు కేడం లింగమూర్తి





**హుస్నాబాద్, జూన్ 13 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ మండలంలోని మాలపల్లె గ్రామంలో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో ప్లాంట్ నెలకొల్పుటకు గురువారం మోటివేషన్ సమావేశం నిర్వహించగా సంస్థ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, సంస్థ కోఆర్డినేటర్ బాల మోహన్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ బాబు, సంస్థ ప్రతినిధులు వెన్న రాజు, బిఖ్య నాయక్ లు పాల్గొన్నట్లు బాలవికాస రాష్ట్ర వాటర్ ప్లాంట్ల ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు కేడం లింగమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలక్క బాల తెరిసా 600 గ్రామాలలో ప్రజల భాగస్వామ్యం తో తన వంతు సహకారం అందించనున్నట్లు తెలిపారు. పేద ప్రజల కోసం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం కోసం సహాయం చేయాలని ఆలోచన చేసి 75 శాతం సబ్సిడీతో వాటర్ ప్లాంట్ మిషన్స్ ఏర్పాటు చేసి ఆ గ్రామానికి కమిటీల ద్వారా ఈ ప్లాంట్లను నడిచే విధంగా సహకరిస్తున్న బాలక్క కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనాధ పిల్లలు, వితంతువులకు సంస్థ ద్వారా సహాయ సహకారాలు అందిస్తూ అండగా నిలబడాలని భరోసాను కల్పించిన బాలక్క ఎంతో గొప్పదని అలాంటి సంస్థలో పనిచేస్తున్నందుకు మనమంతా గర్వపడాలని అన్నారు. గ్రామంలో ఉన్న కుటుంబాలు ప్రతి ఇంటికి కొంత డబ్బు జమ చేసి వాటాదనంగా 25 శాతం తో ప్లాంటు నిర్మాణం, మిషన్ల కోసం ముందుకు వచ్చిందని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సూచన మేరకు బోరు వేసి నీటిని అందించడం కోసం నా యొక్క సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బత్తుల రాజయ్య, మల్లయ్య, మల్లికార్జున్, శ్రీనివాస్, కిషన్, మల్లయ్య, నరసయ్య, బాలమల్లు, వెన్న సారయ్య, ఎల్లయ్య, గొల్లపెల్లి వినోద్, భోజ పోచమల్లు, ఎల్లయ్య, సదయ్య, రాయమల్లు, సొల్లు రామస్వామి, కిష్టయ్య, సాయిలు, రామచంద్రం, మల్లికార్జున్, శనిగరం బిక్షపతి, వెంకటయ్య, సారయ్య, గోపాల్, వేల్పుల దుర్గయ్య, కమిటీ సభ్యులు వెన్న శారద, బత్తుల రేణుక, గుండాల బాలమ్మ, వెన్న సారయ్య, చీకట్ల పరుశరాములు, భోజ సదయ్య, శనిగరపు గోపాల్, గ్రామం మహిళలు, పురుషులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోళ్లపై సిబిఐ, విజిలెన్స్ ఎస్పీతో విచారణ జరిపించాలి

– మిల్లర్లకు సహకరించిన సీసీఐ అధికారులు

– మిల్లర్లు, ట్రేడర్లపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

– భారతీయ కిసాన్ సాంగ్ జిల్లా ఉపాధ్యక్షుడు కవ్వ వేణుగోపాల్ రెడ్డి డిమాండ్



**హుస్నాబాద్, జూన్ 13 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ లో మిల్లులలో చేపట్టిన సిసిఐ కొనుగోళ్లపై సిబిఐ, విజిలెన్స్ విచారణ జరిపించి మిల్లులపైన వారికి సహకరించిన సీసీఐ అధికారులపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని భారతీయ కిసాన్ సంగ్ జిల్లా ఉపాధ్యక్షులు కవ్వ వేణుగోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం పట్టణ కేంద్రంలో మాట్లాడుతూ దాదాపు ఒక మిల్లు నుండి 2 కోట్ల నుండి 4 కోట్ల వరకు అవినీతి చేయడం జరిగిందని కేవలం హుస్నాబాద్ లోనే 4 మిల్లుల యందు12 కోట్ల నుండి 20 కోట్ల వరకు సిసిఐ అధికారుల అండదండలతో రైతుల యొక్క బినామీ పేర్లతో మిల్లులయందు కొనుగోలు చేయించి మిల్లర్ యజమానులు ప్రభుత్వ ధనాన్ని స్వాహా చేయడం జరిగిందని ఆరోపించారు. అలాగే హుస్నాబాద్ లో వ్యవసాయ మార్కెట్ కేవలం నామమాత్రంగానే ఉందని మార్కెట్ లో ఇలాంటి క్రయవిక్రయాలు చేయడం లేదన్నారు. మార్కెట్ అధికారులు అవినీతికి పాల్పడి వారితో బహిరంగ కొనుగోలు చేస్తున్న చర్యలు తీసుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందారని ట్రేడర్ లైసెన్సులు ఉన్న రోడ్ల యందు బహిరంగ కొనుగోలు చేస్తూ జీరో బిల్లులతో బినామీ రైతుల పేరుతో ట్రేడర్లు అధికారులతో కుమ్మక్కై పత్తిని అమ్మడం జరిగిందన్నారు. ఎన్నికల బిజీలో అధికారులు ఉంటే సీసీఐ అధికారులు, మిల్లర్లు, ట్రేడర్లు ఇష్టానుసారంగా బినామీ రైతుల పేర్లతో సీసీఐ అధికారుల అండదండలతో సీసీఐ కేంద్రానికి పెట్టి రైతులకు వచ్చే లాభాన్ని వ్యాపారులకు ఇప్పించడంలో సిసిఐ అధికారులు పూర్తిస్థాయిగా సహకరించడం, మార్కెట్ యార్డ్ అధికారులు కూడా తోడ్పడుతో భారీ స్థాయిలో హుస్నాబాద్ యందు సిసిఐ కొనుగోలలో భారీ అవినీతి చేయడం జరిగిందన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, సిసిఐ డిఎంకు, సిబిఐ, ఏసీబీ, విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి జిన్నింగు మిల్లులు, బహిరంగ కొనుగోలు చేసి జీరో మాల్ ద్వారా అమ్మిన ట్రేడర్లపై సిబిఐ, విజిలెన్స్ పూర్తిస్థాయి విచారణ జరిపించి చట్టరీత్యా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టేందుకు అవసరమైతే కేంద్ర మంత్రులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని వెల్లడించారు.

## గ్రామస్తులతో కలిసి ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేసిన మాజీ సర్పంచ్



**(తలకొండపల్లి జూన్13/ ప్రజా జ్యోతి)** తలకొండపల్లి మండలం చంద్రధన గ్రామపంచాయతీలో గత ఐదు ఆరు సంవత్సరాల నుండి గ్రామంలో పాడి రైతులు వాళ్ళ జీవన భృతి కోసం పాడి ఆ వులను లక్షల అప్పు తెచ్చి ఆవుల పెంపకం చేస్తున్నారు గత ఐదు ఆరు సంవత్సరాల నుండి గ్రామంలో వీధి కుక్కల దాడిలో సుమారు 200 లేగ దూడలను చంపి వేయడం జరిగింది. దానితో పాటుగా పాలు ఇచ్చే ఆవులను కూడా కరిచే వీధి కుక్కల స్వర్య విహారం చేస్తున్నాయి ఈ విషయాన్ని తలకొండపల్లి మండల పరిషత్ అభివృద్ధి ఆఫీసర్ అయిన ఎంపీడీవో శ్రీకాంత్కు వీధి కుక్కల నిర్మూలించాలనిపాడి ఆవులను పాడి రైతులను వీధి కుక్కలు బారి నుండి కాపాడాలని ప్రభుత్వం ద్వారా చర్య తీసుకొని పాడి రైతులకు న్యాయం చేయాలని తలకొండపల్లి మండలంలో గురువారం వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాజా మాజీ సర్పంచ్ అయిన ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బిజెపి బక్కి కుమార్, అదేవిధంగా రైతులు నాయకులైనటు వంటి శేఖర్ యాదవ్,నరేష్ యాదవ్,చెన్నయ్య యాదవ్ చందు సుధాకర్ రెడ్డి రామకృష్ణ రెడ్డి, రాఘవేందర్ కుమార్ పర్వతాలు మహేష్ పాతావత్ శ్రీనివాసు చందు వంశీ రైతులు తదితరులు పాల్గొన్నారు

## సీఈఐఆర్ పోర్టల్‌తో నాలుగు ఫోన్లు రికవరీ



**(తలకొండపల్లి జూన్13/ ప్రజా జ్యోతి)** తలకొండపల్లి పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న సెల్ ఫోన్లు ట్రేస్ చేసి బాధితులకి అందజేశారు. తలకొండపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీకాంత్ వివరాల ప్రకారం.. తలకొండపల్లి కి చెందిన నరసింహ,చెల్లంపల్లి కి చెందిన వరుణ్ ,చీపునుంతలకు చెందిన నరసింహ,పడకల్ గ్రామానికి చెందిన మహేష్ కొద్దిరోజుల క్రితం సెల్ ఫోన్లు పోగొట్టుకున్నారు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోగొట్టుకున్న ఫోన్లను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా స్వాధీనం చేసుకుని బాధితులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి సెల్ ఫోన్లును అందజేశారు. మొబైల్ ఫోన్లు దొంగతనానికి గురైనా పోగొట్టుకున్నా వెంటనే పోలీస్ స్టేషన్లకు వెళ్లి పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. మండల ప్రజలు అపరిచితుల నుంచి సెకండ్‌హ్యాండ్ ఫోన్లు కొనేటప్పుడు పూర్తి జాగ్రత్తలు పాటించాలని, అనుమానం ఉంటే డయల్ 100 కు ఫిర్యాదు చేయాలని కోరారు.దూర ప్రాంతాల్లో ఉన్న ఫోన్లతో పాటు అతి విలువైన ఫోన్లు ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన కానిస్టేబుల్ జాషువాలి ను ఎస్ఐ అభినందించారు.

## అక్రమ మైనింగ్ పనులను నిలిపివేయాలి

- ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమంగా రైతుల పొలాల్లో తవ్వకాలు

- ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేసిన చీపునుంతల గ్రామస్తులు




**తలకొండపల్లి జూన్13/ ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమ మైనింగ్ తవ్వకాలు జరుగుతున్నాయని ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోలేదని ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు.రైతులు ఆర్.టి.ఐ 2005 చట్టం ప్రకారంఆ మైనింగ్ కి ఎలాంటి అనుమతులు లేవని తెలిపారు.ఇన్ని రోజులు అధికారులే మైనింగ్ యజమాన్యం పట్ల సానుకూలంగా ఉండి రైతులను ఎన్నో కేసులు పెట్టి బెదిరింపులకు పాల్పడి వారిని పంట ఏసుకోకుండావారి పొలాలలో మైనింగ్రాళ్లను డంపింగ్ చేయడం జరిగిందని చెప్పిన పట్టించుకోలేదు వాపోయారు.తద్వారా చుట్టుపక్కల వ్యవసాయ భూములలోని బోరు బావులు కుంగిపోవడంతో పాటు తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు ఎన్నిసార్లు చెప్పిన వారి ఆవేదన పట్టించుకోవడంలేదని వాపోయారు.బుధవారం తలకొండపల్లి మండల.ఎమ్మార్వో కె.వి రంగారెడ్డి వివరిస్తూ మైనింగ్ డిపార్ట్మెంట్ మరియు రెవెన్యూ డిపార్ట్మెంట్ వారికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని వారు.అక్రమంగా మైనింగ్ తవ్వకాలు చేస్తున్నారా అని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. చీపునుంతల గ్రామ రైతులు గ్రామంలో సర్వే నెంబర్ 22 లో 42 ఎకరాల భూమి ఉన్నదని అందులో 32 ఎకరాలకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన పొలాలలోనే అక్రమంగా తవ్విన వారిపై చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో. తలకొండపల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు గుజ్జుల మహేష్, పరమేష్, బాయ్ అమ్మ, నిర్మలమ్మ, బాలమ్మ,వీరప్ప, యాదయ్య, రమేష్, నారంజి. ఎల్లమ్మ పాల్గొన్నారు.ఖ

## అమాయక ఆదివాసుల మీద అటవీ అధికారుల పెత్తనాన్ని సహించేది లేదు

- సీఎం రేవంత్ రెడ్డి త్వరలో పోడు భూములకు పట్టాలు అందజేస్తారు

- అటవీ అధికారులు సహకరించాలి

- తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరం చ శ్రీకాంత్ రెడ్డి

- గిరిజన గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు నాయకురాలు ఆ త్రం సుగుణక్కతో కలిసి పర్యటన







**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 13, (ప్రజా జ్యోతి)** ఎన్నో సంవత్సరాలుగా పోడు భూములు సాగు చేసుకుంటు న్న ఆదివాసులను అటవీ అది కారులు ఇబ్బందులకు గురి చే యవద్దని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం ఆదిలాబాద్ పార్ల మెంటు కాంగ్రెస్ పార్టీ నాయ కు రాలు ఆత్రం సుగుణక్క తో కలి సి గిరిజన గ్రామాలైన తంతోలి గ్రామా పంచాయితీ పరిధిలోని సొసైటీ గూడ, అంకోలి గ్రామ పంచాయితీ పరిధిలోని సిరి కొండ గ్రామాల్లో పర్యటించి పోడు భూములు సాగు చేసు కుంటున్న రైతులను అటవీ అధికారులు అడ్డుకుంటున్నా రని తెలుసుకుని గ్రామ పటేల్ లు, రైతులను కలిసి సాగు భూ ములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆత్రం సుగుణ మాట్లాడుతూ పోడు భూము లు సాగు చేసుకుంటున్న రైతు లను అటవీ అధికారులు అడ్డు కుంటున్నారని తెలుసుకుని సాగు భూములను పరిశీలిం చారు. పోడు వ్యవసాయం చేసుకుంటున్న ఆదివాసుల భూమ-ల్లో మొక్కలు నాట డా నికి జెసిబి తో తవ్వుతున్న గుం తలను ఆపాలని అటవీ అధికా రులకు సూచించారు. ఆది వా సులమీద అటవీ అధికారుల ప్రతాపం చూపటం ఏంటని మండిపడ్డారు. ఇక్కడి ఆదివా సీలు 15 సంవత్సరాలుగా పో డు భూములు చేసుకుంటు న్నారని, ఇప్పుడు మొక్కలు నాటితే వారి బతుకులు ఏం కావాలని ఆగ్రహం వ్యక్తం చేశా రు. మొక్కలు నాటే కార్యక్రమా న్ని ఆపకపోతే తీవ్ర పరిణామా లు ఉంటాయని పై అధికారుల కు ఫోన్ లో తెలపడంతో ఎట్టకే లకు అధికారులు జెసిబిని తిరి గి పంపించారు. ఈ మేరకు బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లా డుతూ ఆదివాసులపై అటవీ అధికారుల దౌర్జన్యాన్ని ఆపాల ని కోరారు. .ఇక నుంచి కొత్త భూమిని కొట్టనీయమని, పాత భూమిలోకి అటవీ అధికారుల ను రానీయనీ అన్నారు. అమా యక ఆదివాసుల మీద అటవీ అధికారుల పెత్తనాన్ని సహించే ది లేదని తెలిపారు.ఏ సమస్య ఉన్న గ్రామ ప్రజల సమక్షంలో కమిటీలతో మాట్లాడి సమస్య లను పరిష్కరించాలి తప్ప స మస్యని జటిలం చేసుకోవడం మంచి పద్ధతి కాదని అధికారు లకు సూచించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యం లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభు త్వం ప్రజాపాలన అందిస్తుంద ని, ప్రజలకు అనుకూలంగా అధికారులు,నాయకులు సహ కరించాలని అన్నారు. ఎన్నో ఏండ్లుగా అడవిని పోడు చేసు కుని సాగు చేసుకుంటున్న రైతు లకు త్వరలోనే కాంగ్రెస్ ప్రభు త్వం పట్టాలు అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కా ర్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ సెడ్మాకి ఆనంద్ రావు, నాయకులు కోరెడ్డి కిష న్, సుధాకర్ గౌడ్, మల్లన్న, సో మన్న, గంగారం, బ్యాపురావు, జాకూ, నాగరాజు, అడెల్లు, వెం కటేష్ , కిషన్ తదితరులు పా ల్గొన్నారు.